



# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY

Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891 - 2844000

జూలై 31 - అగస్టు 6, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 1 | సంచిక : 26 | పేజీలు : 8


## ఆంధ్రా యూనివర్శిటీలో

- ఏయూలో మెరిసిన 500 అడుగుల మువ్వన్నెజెండా
- ఇనిస్ట్రుమెంటేషన్ విభాగం నుండి ఏయూ పరిపాలన విభాగం వరకూ ఎన్.సి.సి, నేవీ, క్రీడల, ఎన్ఎస్ఎస్ విద్యార్థులర్యాలీ
- ప్రారంభించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

# హర్ ఘర్ తిరంగ్ వేడుకలు





**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులు ఐదు వందల అడుగుల పొడవైన జాతీయ పతాకంతో భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు 1500 మంది విద్యార్థులు ఉత్సాహంగా జాతీయ పతాకాన్ని చేతపట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఇనుస్ట్రుమెంటేషన్ విభాగం వద్ద ప్రారంభమైన ర్యాలీ ప్రిన్సిపాల్ కార్యాలయం, ఇ.సి.ఇ విభాగం, మెకానికల్, సివిల్, ఆర్కిటెక్చర్ విభాగాల మీదుగా ఏయూ ప్రధాన పరిపాలనా కార్యాలయం వరకు సాగింది. దారిపొడవునా విద్యార్థులు భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. హర్ ఘర్ తిరంగా సెలబ్రేషన్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏయూ పరిపాలనా భవనం వద్ద విద్యార్థులను ఉద్దేశించి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రసంగించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవాలను ఏయూలో ఘనంగా నిర్వహిస్తూ విభిన్న కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వాతంత్ర్యానికి ముందే ప్రారంభమైన ఆంధ్రవిశ్వవిద్యాలయం ఘనమైన చరిత్రను కలిగి

తరువాయి 6 లో

# సీఎస్ఇలో ఫైర్ సేఫ్టీ స్టైర్ కేస్



**యూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ (ఎ) సిఎస్ఇ విభాగంలో అగ్ని ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం మార్గ దర్శకాల మేరకు బహుళ అంతస్తుల భవనాల్లో అగ్ని రక్షణ యంత్రాలను కలిగి ఉండాలని నేషనల్ బిల్డింగ్ కోడ్ సూచించింది. భవనాల కారిడార్‌లు, టెర్రస్‌లలో మెట్లలో వ్యర్థ పదార్థాలు ఉంచకూడదు. పాత విద్యుత్ పరికరాలఋ మార్చాలి. భవనాల్లో సరైన వెంటిలేషన్ సౌకర్యం సమకూర్చాలి. ఎర్త్ లీకేజి, సర్క్యూట్ బ్రేకర్, రెసిడ్యూవల్ కేస్ సర్క్యూట్ బ్రేకర్ అమర్చాలి. వీటిపై సిబ్బందికి శిక్షణ కల్పించాల్సి ఉంటుంది. కళాశాలల్లో అగ్ని మాపక రక్షణ పరికరాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమైన రికార్డులు ఉండే రికార్డు రూమ్‌లు ఇతర గదుల్లో పొగను గుర్తించే హూటర్ లతో కూడిన అలారమ్ వ్యవస్థను అమర్చాల్సి ఉంటుంది. బహుల అంతస్తుల భవనాలకు ప్రత్యేకమైన స్టైర్‌కేస్ నిర్మించాలి. ఇంత వరకూ సి.ఎస్.ఇ భవనానికి ఒకటే మొట్ల దారి ఉండేది. అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులు కిందికి చేరుకొనేందుకు ఈ స్టైర్‌కేస్ నిర్మించినట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తెలిపారు.

# ధనుంజయ్ పాట... విద్యార్థుల ఆట,,!

## లేడీస్ హాస్టల్లో ఆధునిక జిమ్ ప్రారంభం

## పాటలతో ఉర్రూతలూగించిన సినీ గాయకుడు ధనుంజయ్



**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థినుల వసతిగృహం (మహారాణిపేట) లో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాయామశాల (జిమ్)ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. అనంతరం హాస్టల్‌డే వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థినులు తమ వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉంటూ విద్యలో ప్రగతి సాధించాలన్నారు. విద్యార్థులు వసతులను సద్వినియోగం చేసుకుంటూ తమ ఆకాంక్షలను, తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సినీ గాయకుడు ధనుంజయ్ పలు సినీగీతాలను ఆలపించి,

తరువాయి 6 లో

### ఏయూను సందర్శించిన

# నావికాదళ అధికారులు

### ఏయూతో కలసి పనిచేసే దిశగా చర్చలు



ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని షిప్‌బిల్డింగ్ సెంటర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రీర్‌ఆడ్మిరల్ విజయ్ శేఖర్‌తో కూడిన అధికారుల బృందం శుక్రవారం సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూ జియాలజీ, ఫైన్ ఆర్ట్స్, ఇంజనీరింగ్ విభాగాలలో సంయుక్తంగా పనిచేసే దిశగా చర్చించారు. త్వరలో దీనికి సంబంధించిన అవగాహన ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించారు. అదే విధంగా షిప్ బిల్డింగ్ సెంటర్‌లో పనిచేస్తూ డాక్టరేట్ కలిగిన వారికి రీసెర్చ్ గైడ్‌గా అవకాశం కల్పించాలని కోరారు. దీనికి ఏయూ వీసీ ప్రసాద రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలో ఏయూ అధికారుల బృందాన్ని ఎస్‌బిసిని సందర్శించాలని ఆహ్వానించారు. విద్యార్థులకు స్వల్పకాలిక శిక్షణ కార్యక్రమాలకు తాము అవకాశం కల్పిస్తామన్నారు. విభిన్న అంశాలలో తమకు ఏయూ సహకారం అవసరమన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణకు పనిచేసే త్రివిధ దళాలకు సంపూర్ణ సహకారం, తోడ్పాటును అందించడానికి తాము ఎల్లవేళలా సిద్దంగా ఉంటామన్నారు. ప్రతీ విద్యార్థిని ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. విద్యార్థులకు నిర్ణీత కాలానికి ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. స్టార్టప్, ఇంక్యుబేషన్ సెంటర్ సేవలను సైతం వినియోగించుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్, జియాలజీ, జియో ఇంజనీరింగ్, ఫైన్ ఆర్ట్స్ విభాగాలతో కలసి పనిచేసే విధంగా త్వరలోఎంఓయూ చేసుకుందామని వీసీ తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, షిప్ బిల్డింగ్ సెంటర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.రులు

# మిస్ సౌత్ ఇండియాగా ఏయూ విద్యార్థిని

### అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఫైన్‌ఆర్ట్స్ విభాగంలో చదువుతున్న విద్యార్థిని ఛరిస్మా కృష్ణ మిస్ సౌత్ ఇండియాగా ఎంపికయ్యారు. పెగాసెస్ గ్లోబల్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ కోచిలో నిర్వహించిన ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన 20మంది యువతులు మిస్ సౌత్ ఇండియా ఫైనల్ పోటీలకు ఎంపికయ్యారు. వీరందరిలో ఏయూ విద్యార్థి ఛరిస్మా కృష్ణ మిస్ సౌత్ ఇండియాగా ఎంపికయ్యారు. మంచి ప్రతిభ కనబరిచిన ఛరిస్మా చదువుకుంటూనే నృత్యం, గుర్రపు స్వారీ, ఈత, తదితర అంశాలలో ప్రావీణ్యత సంపాధించారు. ఈ సందర్భంగా మిస్ సౌత్ ఇండియాగా ఎంపికైన ఛరిస్మా కృష్ణను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అభినందించారు. ఏయూ విద్యార్థి సౌత్ ఇండియాలో ప్రతిభ సాధించడం పట్ల వీసీ ప్రశంశించారు. చదువుతో పాటు, కళలలో రాణిస్తున్న మరిన్ని అవార్డులు అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ ఆచార్య ఎన్.విజయమోహన్, సీడీసీ డీన్ ఆచార్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పి.జి, పి.జి. డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

ఏయూ న్యూస్, ఆగస్టు : ఆధ్రాయూనివర్సిటీలో 2022-23 సెల్ఫ్ సపోర్టెడ్ కోర్సుల్లో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్న ట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య డీ.ఎ నాయుడు తెలిపారు.



- మాస్టర్ ఆఫ్ హాస్పిటల్ ఎడ్మినిస్ట్రేషన్ 2 సంవత్సరాల కోర్సుకు 40 సీట్లు, ఈ కోర్సులో ప్రవేశానికి ఏదైనా డిగ్రీ చదివి ఉండాలి. ఈ కోర్సుకు ఏడాదికి రూ.45వేలు పరీక్ష రుసుము చెల్లించాలి.
- పి.జి.డిప్లొమా ఇన్ క్రిటికల్ కేర్ టెక్నాలజీ ఏడాది కోర్సుకు 15 సీట్లు, ఈ కోర్సులో ప్రవేశానికి ఎం.బి.బి.ఎస్, బి.డి.ఎస్, బి.ఎస్సి, బి.ఫార్మసీ, బీఎస్సి నర్సింగ్, బిఎఎంఎస్/బిహెచ్ఎంఎస్, బీఎస్సీ చదివి ఉంబడాలి. ఈ కోర్సుకు ఏడాదికి రూ.50వేలు పరీక్ష రుసుము చెల్లించాలి.
- పి.డిప్లోమా ఇన్ ఎమెర్జెన్సీ మెడిసిన్ టెక్నాలజీ ఏడాది కోర్సుకు 15 సీట్లు. ఈ కోర్సులో ప్రవేశానికి ఎం.బి.బి.ఎస్, బి.డి.ఎస్, బి.ఎస్సి, బి.ఫార్మసీ, బీఎస్సి నర్సింగ్, బిఎఎంఎస్/బిహెచ్ఎంఎస్, బీఎస్సీ చదివి ఉంబడాలి. ఈ కోర్సుకు ఏడాదికి రూ.50వేలు పరీక్ష ఫీజు చెల్లించాలి.
- పి.జి. డిప్లోమో ఇన్ గేస్ట్రో ఎంట్రాలజీ, టెక్నాలజీ ఏడాది కోర్సుకు 15 సీట్లు. ఈ కోర్సులో ప్రవేశానికి ఎం.బి.బి.ఎస్, బి.డి.ఎస్, బి.ఎస్సి, బి.ఫార్మసీ, బీఎస్సి నర్సింగ్, బిఎఎంఎస్/బిహెచ్ఎంఎస్, బీఎస్సీ చదివి ఉంబడాలి. ఈ కార్సుకు ఏడాదికి రూ.50వేలు పరీక్ష ఫీజు చెల్లించాలి.

ఈ కోర్సులకు ఆగష్టు 25లోగా దరఖాస్తు చేసుకోవాలి. రూ.500 లేట్ ఫీజుతో ఆగష్టు 30న దరఖాస్తు అందజేయవచ్చు . సెప్టెంబర్ 3న ఈ కోర్సులలో సీట్లు కేటాయించేందుకు కౌన్సెలింగ్ నిర్వహిస్తారని డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ నాయుడు తెలిపారు.






రత్నం చిట్టూరి

రత్నం చిట్టూరి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్‌లో బీఈ మెకానికల్ ఇంజినీరింగ్ 1965 లోపూర్తి చేశారు. గ్రాడ్యుయేషన్ తర్వాత, 1965లో కాన్సాస్ స్టేట్ యూని వర్శిటీలో ఇండస్ట్రియల్ ఇంజినీరింగ్‌లో ఎంఎస్ డిగ్రీని పొందారు. తర్వాత న్యూయార్క్ యూని వర్సి టీలో ఆపరేషన్స్ రీసెర్చ్ చేశారు.

**కెరీర్:** అనేక బహుళజాతి సంస్థల్లో పనిచేసి మంచి పేరు సంపాదించారు. బిపి, జనరల్ మోటార్స్, చేజ్, ఫస్ట్ చికాగోలో, అదే విధంగా న్యూయార్క్ న్యూయార్క్, డెట్రాయిట్, ఫిలడెల్ఫియాలో పలు సంస్థల్లో పనిచేస్తున్న నేపథ్యంలో చికాగోలో నివసిస్తున్నారు. ఆయనకు భార్య నాగమణితో పాటు, విజయలక్ష్మి, వేనాదేవి అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిట్టూరి రత్నం సామాజిక కార్యక్రమాల్లోపాల్గొని పలు సేవా కార్యక్రమాలు చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. భారతదేశంలోని అత్యంత బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రతిభ గల విద్యార్థులకు ఉపకారవేత నాలు, అందించే విధంగా నార్త్ సౌత్‌ఫౌండేషన్ ప్రారంభించారు. 1990లో ఒక కేంద్రంగా ఉన్న ఎన్‌ఎస్‌ఎఫ్ ప్రస్తుతం దేశమంతటా 25 కేంద్రాలుగా అభివృద్ధి చెందింది. ఏడాదికి 2500మంది ప్రతిభ గల విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తు న్నారు. ఇప్పటి వరకూ ఎన్‌ఎస్‌ఎఫ్ ద్వారా 25వేల కంటే ఎక్కువ మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించారు.

1993లో అకాడమిక్ ఎక్సలెన్స్‌ను ప్రోత్సహించే నేపథ్యంలో ఎన్‌ఎస్‌ఎఫ్ భారతీయ అమెరికన్ పిల్లలకు విద్యా పోటీలు నిర్వహించడం ప్రారంభించింది. ఎన్‌ఎస్‌ఎఫ్ 90 కేంద్రాలకు పెరిగింది. మహమ్మారి కంటే ముందు సంవత్సరానికి 16వేల కంటె ఎక్కువ మంది పోటీదారులకు సేవలు అందిస్తున్నారు. 1993లో స్పెల్లింగ్ బీతో ప్రారంభించి, పదజాలం, గణితం, సైన్స్, భౌగోళికం, చరిత్ర, వ్యాస రచన, పబ్లిక్ స్పీకింగ్, బ్రెయిన్ బీలో పోటీలను చేర్చడానికి ఎన్‌ఎస్ ఎఫ్ విస్తరించింది. మొత్తంగా, ఎన్.ఎస్.ఎఫ్ 2,20,000 కంటే ఎక్కువ మంది పోటీదారులకు సేవలు అందించింది. ఎన్‌ఎస్‌ఎఫ్ 1 నుండి 12 తరగతుల పిల్లలకు స్పెల్లింగ్, మ్యాథ్, సైన్స్, ఎస్.ఎ.టి, జియోగ్రఫీ, యూనివర్సల్ వాల్యూస్, లైఫ్ స్కిల్స్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్, కాలేజీ అడ్మిషన్స్ ప్లానింగ్‌లో వర్క్‌షాప్‌లు, ఆన్‌లైన్ ఎడ్యుకేషనల్ గేమ్‌లు మరియు ఆన్‌లైన్ కోచింగ్‌లను అందిస్తుంది. ఆన్‌లైన్ కోచింగ్ దాదాపు 4,000 మంది విద్యార్థులకు 250 మంది వాలంటీర్ టీచర్ల నుండి నిస్వార్థమైన సేవలు అందించింది. యుఎస్‌లోని విద్యా కార్యకలాపాల ద్వారా సంపాదించిన డబ్బుభారతదేశంలో కళాశాల స్కాలర్‌షిప్‌లకు నిధులు సమకూర్చ డానికి ఉపయోగిస్తున్నారు. ఈ సామాజిక కార్యక్రమాలు ఎంతో విజయవంతమయ్యాయి. ఎన్‌ఎస్‌ఎఫ్ ద్వారా లబ్ది పొందిన విద్యార్థులు సాధించిన విజయాలే ఎన్‌ఎస్‌ఎఫ్ సాధించిన విజయాలకు కొలమానాలు. ఎన్‌ఎస్‌ఎఫ్ పిల్లలు మొత్తం యుఎస్‌ఏ పిల్లలలో కేవలం 0.01 శాతం ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, వారు ప్రధాన లీగ్ పోటీలలో అసాధారణ ఫలితాలను సాధించారు. వరుసగా 12 సంవత్సరాలు, ఎన్‌ఎస్‌ఎఫ్ పిల్లలు స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్-బీలో ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నారు, ఇది యూఎస్‌లోని ఏ జాతి సంస్థకైనా రికార్డ్. అదే విధంగా ఎన్‌ఎస్‌ఎఫ్ పిల్లలు నేషనల్ జియోగ్రాఫిక్ బీలో వరుసగా 8 ఏళ్లలో ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్నారు. రెండు సంవత్సరాలలో అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో వరుస. ఇంకా, ఎన్‌ఎస్‌ఎఫ్ పిల్లలు ఇంటర్నేషనల్ బ్రెయిన్ బీ, మేథ్స్ కౌంట్, మిడిల్ స్కూల్ సైన్స్ బౌల్, జియోపార్డీ, యు బి ది కెమిస్ట్ ఛాలెంజ్ వంటి ఇతర అద్భుతమైన పోటీలలో కూడా విజయం సాధించారు. యూఎస్‌లోని అగ్ర కళాశాలలు అనేక ఎన్‌ఎస్‌ఎఫ్ పిల్లలను అంగీకరించాయి. ముఖ్యంగా, ఈ పోటీలు పిల్లలకు వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని మెరుగుపరచడంలో సహాయపడ్డాయి. రాబోయే తరాలకు మంచి పౌరులుగా తీర్చి దిద్దడానికి ఉపయోగపడ్డాయి. ఫౌండేషన్ 2003లో రాజీవ్ విన్నకోటకు, 2004లో నిపున్ మెహతాకు, 2014లో నిమేష్ పటేల్‌కు తన తొలి రోల్ మోడల్ అవార్డు 'విశ్వ జ్యోతి'ని ప్రదానం చేసింది. ఇది భారతీయ అమెరికన్ సమాజంలోని పిల్లలకు మానవీయ విలువలు మరియు విద్యా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి సహాయపడుతుంది. ఎన్‌ఎస్‌ఎఫ్ కార్యక్రమాలను విజయవంతం చేసిన ఘనత స్వచ్ఛంద సేవకులు, తల్లిదండ్రులు, పిల్లలకు చెందుతుంది. గత 28 సంవత్సరాలుగా, క్లౌడ్ ప్లాట్‌ఫారమ్‌లో ఆల్-వాలంటీర్ రన్ వర్చువల్ ఆర్గనైజేషన్‌గా, 3,000 కంటే ఎక్కువ మంది వాలంటీర్లు సుమా రు 200 మానవ-సంవత్సరాల నిస్వార్థమైన ప్రేమను అందించారు, దీని విలువ 20 మిలియన్ డాలర్లు. చివరికి, ఎన్‌ఎస్‌ఎఫ్ యూఎస్‌లో, భారతదేశంలో పిల్లల కోసం విన్-విన్ సొల్యూషన్‌ను కనుగొంది. వివిధ పార్టీలకు తమ కలలను సాకారం చేసుకోవడానికి వేదికను అందించడంలో ఎన్‌ఎస్‌ఎఫ్ ఆశీర్వాదం. ఒక్క సారి పిల్లవాడు స్ఫూర్తి పొందితే ఆకాశమే హద్దు. ఒక సాధారణ పిల్లవాడు కూడా అసాధారణమైన ఎత్తులను చేరుకోగలడు. ప్రధాని మోదీ 2016లో కాంగ్రెస్‌లో చేసిన ప్రసంగంలో భారతీయ అమెరికన్ పిల్లల స్పెల్ బీ నైపుణ్యాల విజయాలను ప్రశంసించారు.

యంగ్ చేంజ్‌మేకర్స్ (అశోక) ద్వారా భారతదేశంలో స్మార్ట్ గ్రామా లను ప్రోత్సహించడానికి వ్యవస్థాపకుడు, స్వయంకృషి ఎండోమెంట్ మెంబర్, ఇండిక్ అకాడమీ, ఇండియాలో గవర్నింగ్ కౌన్సిల్ వ్యవస్థాపకుడు, పెరల్స్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ భారతీయ జ్ఞాన వ్యవస్థను సంరక్షించడం, రక్షించడానికి, ప్రోత్సహించడానికి చిట్టూరి రత్నం ఎంతో కృషి చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదవడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. పూర్వ విద్యార్థుల సంఘం ద్వారా సహాయ సహకారాలు అందిస్తు న్నాను. వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అందిస్తున్న ప్రోత్సాహంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తు న్నాం. మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

## ఏయూ రాజనీతి-శాస్త్ర విభాగాధిపతిగా వీర్రాజు

### ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి




**ఏయూన్యూస్, ఆగస్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయం రాజనీతి, ప్రభుత్వపాలనాశాస్త్రం విభాగాధిపతిగా డాక్టర్ గోవాడ వీర్రాజు నియమితులయ్యారు. ఆగస్టు 2 ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి నియామక ఉత్తర్వులను వీర్రాజు స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విభాగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషిచేయాలని సూచించారు. ప్రతిభను గుర్తించి, ప్రోత్సహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆచార్య వీర్రాజును విభాగ ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

## జాతీయపతాక సృష్టికర్తకు ఘన నివాళి



**ఏయూన్యూస్, ఆగస్టు :** దేశానికి త్రివర్ణ పతాకాన్ని తీర్చిదిద్ది అందించిన స్వాతంత్ర్య సమయ యోధుడు పింగళి వెంకయ్య జయంతిని మంగళవారం ఏయూలో ఘనంగా నిర్వహించారు. ఏయూ పరిపాలనా భవనంలో చేసిన కార్యక్రమంలో పింగళి వెంకయ్య చిత్రపటానికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మహనీయులను స్మరించుకోవడం, వారి నుంచి దేశభక్తి స్ఫూర్తిని యువతరం అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, ఆచార్య ఎన్.ఎ.డి పాల్, డాక్టర్ సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, ఎఫ్ఓ వనజా రాణి, ఏయూ అధికారులు సాంబమూర్తి, మంజుల, బొట్ల రామచంద్ర రావు, రాజేశ్వరి, సినీ గాయకుడు ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ పతాకం విశిష్టతలను తెలుపుతూ ఏయూ ఏఆర్ రాజేశ్వరి దేశభక్తి గీతాన్ని ఆలపించారు.

### ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ

## చీఫ్ నోడల్ ఆఫీసర్‌గా డాక్టర్ హరనాథ్

### ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ప్రసాద రెడ్డి



**ఏయూన్యూస్, ఆగస్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యువజన విభాగం చీఫ్ నోడల్ ఆఫీసర్‌గా ఏయూ సోషల్ వర్క్ విభాగం ఆచార్యులు ఎస్.హరనాథ్ నియమితులయ్యారు. ఆగస్టు 2 ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి చేతుల మీదుగా ఉత్తర్వులను ఆయన స్వీకరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ విశాఖపట్నం కార్యదర్శి రవికుమార్, వలంటీర్లు పాల్గొన్నారు.

## భారత శాస్త్ర సాంకేతిక విభాగంలో వర్చువల్ సదస్సు

### పాల్గొన్న ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత

**ఏయూన్యూస్, ఆగస్టు :** భారత శాస్త్ర సాంకేతిక విభాగం నిర్వహించిన వర్చువల్ సదస్సులో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత పాల్గొన్నారు. ఆగస్టు 3 ఉదయం డిఎస్‌టి నూతనంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో పరిశోధనలను పెంపొందించే విధంగా నూతనంగా సెర్బ్-శ్యూర్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో పరిశోధన సంబంధమైన వనరుల కల్పన, పరిశోధన ఆసక్తి పెంపొందించడం ప్రధానంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సదస్సులో ఏయూ రీసెర్చ్, డెవలప్‌మెంట్ డీన్ ఆచార్య కె.బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా జెనిటిక్స్ పితామహుడు

## గ్రెగర్ జోహాన్ మెస్టండల్ జయంతి

### డీఎన్ఎ ఫింగర్ ప్రింటింగ్‌పై అవగాహన



ఏయూ న్యూస్, ఆగస్టు : జెనిటిక్స్ పితామహుడు గ్రెగర్ జోహాన్ మెస్త్రండల్ జన్మించి 200 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఆంధ్రా యూనివర్సిటీ హ్యూమన్ జెనిటిక్స్ విభాగంలో "డిఎన్ఎ ఫింగర్ ప్రింటింగ్, రోగ నిర్ధారణ" అనే అంశంపై ఆగస్టు 1న అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీడీఎఫ్ఓ సైంటిస్ట్ ఎ.శోభన్‌బాబు డీఎన్ఎ ఫింగర్ ప్రింటింగ్ గురించి హ్యూమన్ జెనిటిక్స్, బయో టెక్నాలజీ మైక్రో బయాలజీ, ఎంఎస్సీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ జెనిటిక్స్ విభాగాధిపతి డాక్టర్ వి. లక్ష్మి, ఆచార్య జి.సుధాకర్, విశ్రాంత ఆచార్యులు జి.పద్దయ్య, ఇతర అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాడు - నేడులో వాష్‌రూమ్‌లు ఆధునీకరణ

### రూ.3.50లక్షలతో 12 యూనిట్లు నిర్మాణం

**యూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ సీఎస్ఇ విభాగం గ్రౌండ్ ఫ్లోర్‌లో వాష్‌రూమ్‌లు ఆధునీకరణ పనులు నిర్వహించా రు. సి.ఎస్.ఇ విభాగంలోని సుమా రు 2500 మంది విద్యార్థులకు ఇంత వరకూ ఒకే వాష్‌రూమ్ ఉండేదని, నాడు - నేడు పథకంలో రూ.3.50లక్షలతో 12 యూనిట్లు నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో రూ.4.75 లక్షలతో వాష్‌రూమ్ ఆధునీకరణ పనులు, అదనపు వాష్‌రూమ్‌ల నిర్మాణం చేపట్టనట్లు ఇంజినీరింగ్ అధికారి తెలిపారు.

## బిడ్డకు తల్లిపాలే అమృతం

### ప్రొఫెసర్ విజయ రవీంద్ర
### ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




**ఏయూన్యూస్, ఆగస్టు :** సమత కళాశాల ఎన్.ఎస్. ఎస్ మరియు న్యూట్రిషన్ గ్రూప్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు జరిగే ఈ వారోత్సవాలను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర గారు ప్రారంభించి తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని తల్లిపాలని మించిన ప్రత్యామ్నాయం మరొకటి లేదని, శిశువు సమగ్రంగా అభివృద్ధి చెందడానికి తల్లి పాలు దోహదపడ తాయని తెలియజేశారు. అనంతరం కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ శిశువు పుట్టిన గంటలోపు తల్లి యొక్క ముర్రిపాలు తప్పనిసరిగా తాగించాలని, ముర్రిపాల లో అన్ని రకాల పోషక విలువలు ఉంటాయని, ఈ పాల ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేశారు. అనంతరం కళాశాల పరిసర ప్రాంతాల్లో తల్లిపాల గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ .ఎస్. ఎస్ పి. ఓ లు జి. వెంకటేశ్వర రావు గారు ,డాక్టర్ బి. రాజేష్ కుమార్ గారు, న్యూట్రిషన్ మేడం నజిధ గారు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏయూలో హర్‌ఘర్ తిరంగ్ సెలబ్రేషన్స్

**ఏయూన్యూస్, ఆగస్టు :** హర్ ఘర్ తిరంగా సెలబ్రేషన ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ మహిళా వసతి గృహం లో చార్ ఘర్ తిరంగా సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగోళి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా చీఫ్ వార్డెన్ డాక్టర్ ఎ. పల్లవి మాట్లాడుతూ విద్యార్థుల్లో మన సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విద్యార్థులు రంగోళి కార్యక్రమం నిర్వ వాంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చీఫ్ వార్డెన్, డాక్టర్ ఎపల్లవి, తదతరులు పాల్గొన్నారు.

# మిస్సోరి స్టేట్ యూనివర్సిటీతో ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కోర్సు

**ఒక సంవత్సరం ఇండియాలో, రెండో సంవత్సరం మిస్సోరి వర్సిటీలో తక్కువ ఖర్చుతో అమెరికాలో ఎం.ఎస్ చేసే అవకాశం కల్పిస్తున్నాం**

**వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



**ఏయూ న్యూస్, ఆగష్టు :** అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయం మిస్సోరి స్టేట్ యూనివర్సిటీతో ఎం.ఎస్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కోర్సును నిర్వహిస్తున్నట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. డిగ్రీ, బిటెక్ కోర్సులు పూర్తిచేసిన వారు ఈ కోర్సులో చేరడానికి అర్హులన్నారు. మెదటి సంవత్సరం ఆన్‌లైన్ విధానంలో భారత్‌లో పూర్తిచేయాలని, రెండవ సంవత్సరం మిస్సోరి స్టేట్ యూనివర్సిటీలో చదవాల్సి ఉంటుంది. బిబిఏ, బికాం, బిసిఏ, బిటెక్ చదివిన వారు ఈ కోర్సులో చేరడానికి అర్హులు. అమెరికాలో విద్యను పూర్తిచేసిన తరువాత మూడు సంవత్సరాలు అమెరికాలో ఉద్యోగం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కోర్సు ఫీజుగా మెదటి సంవత్సరం రూ 3.6 లక్షలు, రెండవ సంవత్సరం 6.1 లక్షలు చెల్లించాలన్నారు. నాక్ ఏ గ్రేడ్ కలిగిన విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. పూర్తి వివరాలను ఏయూ అంతరాజతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ కార్యాలయం నుంచి పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ టార్గెట్ బాల్ పోటీలకు లిఖిత ఎంపిక



**ఏయూ న్యూస్, ఆగష్టు :** అంతర్జాతీయ టార్గెట్‌బాల్ పోటీలు బంగ్లాదేశ్ ఢాకాలో జరుగుతున్నాయి. ఈ పోటీలకు ఏయూ అనుబంధ కళాశాల, విజయనగరం ప్రగతి ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజిలో డి.పి.ఇ.డి విద్యార్థి బి.లిఖిత పాల్గొన్నారు. ఆగష్టు 4 నుండి 9 వరకూ టార్గెట్ బాల్ అంతర్జాతీయ టోర్నమెంట్ జరుగుతుంది. ఈ సందర్భంగా అంతర్జాతీయ టార్గెట్ బాల్ పోటీలకు ఎంపికైన లిఖితను ప్రగతి వ్యాయామ కళాశాల ఛైర్మన్ వి.రమాదేవి, కార్యదర్శి వనము శ్రీనివాస్, డైరెక్టర్ కండిపల్లి కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మండే సుధాకర్‌బాబు, క్రీడాకారిణి లిఖితను అభినందించారు. ఈ సందర్భంగా లిఖిత మాట్లాడుతూ 2020-21టార్గెట్ బాల్ ఫెడరేషన్ కప్ వెస్ట్ బెంగాళ్‌లో జరిగిందని, జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ఎంపికై అంతర్జాతీయ టార్గెట్ బాల్ పోటీల్లో పాల్గొనేందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ టార్గెట్ పోటీల్లో కూడా ఆంధ్రా యూనివర్సిటీ తరపున పాల్గొని ద్వితాయ స్థానంలో నిలిచామన్నారు. మంచి కోచ్‌గా నిలబడాలన్నదే తన ధ్యేయమని తెలిపారు.

# వ్యాసరచన పోటీల్లో పల్లవికి ప్రథమ బహుమతి




**అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పీవీజీడి ప్రసాదరెడ్డి**

ఏయూ న్యూస్, ఆగస్టు : సెంటర్ ఫర్ శ్రీ అల్లూరి సీతా రామరాజు ఏయూలో నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి వ్యాసరచన పోటీల్లో ఎం.ఎ విద్యార్థి సాయి ప్రసన్న 2021-23 బ్యాచ్ 1వ బహుమతిని సాధించింది. శ్రీ అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా ఆమె గౌరవనీయులైన పివిజిడి ప్రసాద్ రెడ్డి గారి చేతుల మీదుగా వైస్ ఛాన్సలర్ ఎయు చేతుల మీదుగా సర్టిఫికేట్ మరియు మెమెంటో అందుకున్నారు.

# యువతరం మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి




**రెక్టార్ ఆచార్య కె. సమత**

ఏయూ న్యూస్, ఆగస్టు : యువతరం మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. ఏయూ అమెరికన్ కార్నర్‌లో గురువారం ఉదయం ఆజాదీకా అమృత్ మహోత్సవాలలో భాగంగా నిర్వహించిన 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నా రు. భారత ప్రభుత్వం సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖతో ఈ కార్యక్రమాన్ని ఏయూ నిర్వహించింది. ఈ సందర్భంగా రెక్టార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్య భారత్‌ను నిర్మిం చడానికి యువత భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరమన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ వ్యసనాలకు బానిసలుగా మారితే ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. తద్వారా కెరియర్ నాశనం అవుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని యువతరం మత్తుపదార్థాలకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి, బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఏయూ పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, డాక్టర్ రవి విన్సెంట్, డాక్టర్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




**అమెరికా, భారతదేశాల మధ్య**

# తప్పుడు సమాచారాన్ని నిరోధించాలి

**యూఎస్ కాన్సులేట్ జనరల్ డిప్లమసీ ఆఫీసర్ డేవిడ్ మోయర్**



**ఏయూన్యూస్, ఆగష్టు :** అమెరికా, భారతదేశాల ప్రజాస్వామ్యానికి తప్పుడు సమాచారాన్ని నిరోధించటం కీలకమైన అంశం అని హైదరాబాద్లోని యూఎస్ కాన్సులేట్ జనరల్ డిప్లమసీ ఆఫీసర్ డేవిడ్ మోయర్ అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలోని అమెరికన్ కార్నర్లో జరిగిన వర్క్ షాప్కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అసత్య, అర్ధ సత్య వార్తలను ఛేదించటం పై ఏపీ, తెలంగాణలోని టీవీ జర్నలిస్టులకు ఈ శిక్షణ ఇస్తున్నాం అన్నారు. ఈ శిక్షణ పూర్తి అయిన తర్వాత తప్పుడు వార్తలను అడ్డుకోవ డంలో కీలకంగా వ్యవహరిస్తారని మేం భావిస్తున్నాం అన్నారు డేవిడ్. అమెరికా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంబంధాలకు చారిత్రక నేపథ్యం ఉందని, భవిష్యత్తు లో మరింత బలోపేతం అయ్యేందుకే ఆంధ్రా యూనివర్సిటీలో అమెరికన్ కార్నర్ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు డేవిడ్ మోయర్. ఫ్యాక్ట్ చెక్కు సంబంధించిన ప్రాథమిక అంశాలను, టూల్సను ప్రముఖ ఫ్యాక్ట్ చెకర్ సుధాకర్ రెడ్డి వివరించారు. తప్పుడు సమాచారం. హ్యాష్ట్యాగ్లు, అల్గారిథమ్లు, సోషల్ మాబ్లు, ట్రోల్ ఫామ్లు మరియు మీడియా మానిప్యులేషన్ల ప్రపంచంలో మనం జీవిస్తున్నందున, తప్పుడు సమాచారాన్ని తొలగించడం చాలా కీలకంగా మారిందని సీనియర్ జర్నలిస్ట్ మరియు ఫ్యాక్ట్-చెక్ ట్రైనర్ సుధాకర్ రెడ్డి అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం విభాగాధిపతి ప్రొఫెసర్ స్టీవెన్సన్ కోహిర్ సామాన్య ప్రయోజనాల కోసం తప్పుడు సమాచారం మరియు తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆంధ్రా యూనివర్శిటీ జర్నలిజం విభాగాధిపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, సమాచారం యొక్క వరద నుండి వాస్తవాలను జల్లెడ పట్టడానికి క్రిటికల్ థింకింగ్ టెక్నిక్లను ఉపయోగించాలని పాల్గొనేవారిని కోరారు. యూఎస్ కాన్సులేట్ జనరల్, ఉస్మానియా యూనివర్సిటీ సంయుక్తంగా తెలుగు టీవీ రిపోర్టర్లకు అసత్య, అర్ధ సత్య వార్తలను ఛేదించటం పై ప్రత్యేక కోర్సును నిర్వహిస్తున్నారు. వీరితో పాటు ఆంధ్రా యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులకు ఇవాళ వర్క్ షాప్ను నిర్వహించారు. ఫ్యాక్ట్ చెక్ శిక్షకులు సుధాకర్ రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం శాఖ ప్రొఫెసర్ స్టీవెన్ సన్, ఆంధ్రా యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ మూర్తి హాజరయ్యారు.

# ఉన్నత విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

## ఏయూను సందర్శించిన అమెరికా నావికాదళ సిబ్బంది

**ఏయూన్యూస్, ఆగష్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఆగస్టు 3 మద్యాహ్నం అమెరికాకు చెందిన నావికా దళ సిబ్బంది సందర్శించారు. వీరితో ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అమెరికన్ కాన్సులేట్ జనరల్(హైదరాబాద్) డిప్లమసీ ఆఫీసర్ డేవిడ్ మోయర్ సైతం పాల్గొన్నారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన విశ్వవిద్యాలయంగా ఏయూ నిలుస్తోందన్నారు. ఏయూకు బలమైన పూర్వవిద్యార్థుల వ్యవస్థ ఉందని వారికి వివరించారు. ఏయూ అమెరికన్ కార్నర్ ఏర్పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆలోచనలతో సాకారం అయిందన్నారు. అమెరికన్ కాన్సులేట్ డిప్లమసీ ఆఫీసర్ డేవిడ్ మోయర్ యాట్లాడుతూ ఏయూ సహకారంతో విద్యార్థులకు ఉపయుక్తంగా నిలచే అమెరికన్ కార్నర్ ఏర్పాటు సాధ్యపడిందన్నారు. మంచి వ్యవస్థకు ఏయూ స్తానం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా ఏయూ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఆచార్య ఎస్.హరననాథ్, ఆచార్య ఎన్.ఏ.డి పాల్, ఎన్.విజయ్ మోహన్, ఎన్.ఎం యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అమెరికన్ కార్నర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్‌సిసి విద్యార్థినులతో అమెరికన్ నేవీ సిబ్బంది సమావేశమయ్యారు. తమ వృత్తి విధులు, నావికాదళం సేవలు అందిస్తున్న విధానం తదితర అంశాలను, తమ అనుభవాలను పంచుకున్నారు.










# ఆంధ్రా యూనివర్సిటీలో హర్‌ఘర్‌కా తిరంగ్ వేడుకలు

**● ఏయూలో మెరిసిన 500 అడుగుల మువ్వన్నె జెండా ● ఇనిస్ట్రిమెంటేషన్ విభాగం నుండి ఏయూ పరిపాలన విభాగం వరకూ ఎన్‌సీసీ, నేవీ, క్రీడల, ఎన్ఎస్ఎస్ విద్యార్థులర్యాలీ**

**● ప్రారంభించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**

▶▶ మొదటి పేజీ తరువాయి

ఉందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఏయూ ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థులు పాలుపంచుకోవడం జరిగిందన్నారు. స్వేచ్ఛతో పాటు బాధ్యతను సైతం యువత తెలుసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచించిన విధంగా విభిన్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ ఆచార్య ఎన్.విజయ్ మోహన్, టి.షారోన్ రాజు, ఎన్.ఎం యుగంధర్, సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, డాక్టర్ పల్లవి, సిఎస్ఓ మహ్మద్ ఖాన్, కల్నల్ దాస్,మిస్ సౌత్ ఇండియాగా ఎంపికైన ఏయూ విద్యార్థిని ఛరిష్మా కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, ఏయూ క్రీడా విభాగం, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు.











# ధనుంజయ్ పాట... విద్యార్థుల ఆట,,!

▶▶ మొదటి పేజీ తరువాయి

యువతను ఉర్రూతలూగించారు. కార్యక్రమం లో రెక్టార్ ఆచార్య కె.సమత,రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, వి.విజయలక్ష్మి, చీఫ్ వార్డెన్ ఏ.పల్లవి, బి.మునిస్వామి, కె.రమేష్ బాబు, సిఎస్ఓ మహ్మద్ ఖాన్, డీన్ ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.







# సీఎస్ఇలో ఆధునిక తరగతి గదులు ప్రారంభం



**సీఎస్ఇలో రూ.1.10కోట్లతో న్యూ క్లాస్ రూమ్స్ ఏర్పాటు ప్రారంభించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి**

**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రా యూనివర్సిటీ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ (ఎ) సీఎస్ఇ విభాగంలో రూ.1.10 కోట్లతో నిర్మించిన నూతన తరగతి గదులను ఆగస్టు 4న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా న్యూక్లాస్ రూమ్ ఆధునిక పరికరాలతో నిర్మాణం జరిగిందన్నారు. విద్యా బోధన కల్పించే విధంగా ప్రొజెక్టర్, స్క్రీన్ లేబ్ సౌకర్యం కల్పించామన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఆనంద దాయకంగా విద్యా బోధన అభ్యసనం ఉండాలనే ఉద్దేశంతో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చా మన్నారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశా లలో ఇంటిగ్రేటెడ్ ఇంజినీరింగ్ విద్యార్థులకు మంచి అవకాశం ఇస్తున్నామన్నారు. ఇక్కడ ఇంజి నీరింగులో చేరే విద్యార్థులకు ఆస్ట్రేలియా లో వెస్టర్న్ ఆస్ట్రేలియా యూని వర్సిటీలో, అమెరికా ఫర్డు యూనివర్సిటీల్లో చదు వుకొనే అవకాశం కల్పిస్తామన్నారు. రూ.50 నుండి రూ.60 లక్షలు ఖర్చయ్యే ఎం.ఎస్ కోర్సును కేవలం రూ.6లక్షలతో పూర్తి చేసుకోవచ్చన్నారు.30 మంది విద్యార్థులకు అవకాశం కల్పి స్తామన్నారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్ ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ (ఎ) ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు, ఏయూ ఈసీ మెంబర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఆచార్య ఎన్.ఎ.డి పాల్, విభాగం ఆచార్యులు పాల్గొన్నారు.

# అందుబాటులో సీఎస్ఇ విద్యార్థులకు కేంటీన్



విద్యార్థులతో ప్రారంభింప జేసిన వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్రా యూనివర్సిటీ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ (ఎ) సీఎస్ఇ విభాగం విద్యార్థులకు అందుబాటులో ఏర్పాటు చేసిన బ్రీజ్ కేంటీన్‌ను ఏయూ వీసీ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి విద్యార్థులతో ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ క్యాంటీన్ వలన సమయం వృథా కాకుండా ఉంటుందన్నారు. క్యాంటీన్ పేరును సీఎస్ఇ కొత్త అర్థం వచ్చేలా కమ్... సిట్... ఈట్ అని పేరు పెట్టడం ఆకర్షణీ యంగా ఉందన్నారు. విద్యార్థులను ఆకర్షించే విధంగా చిత్రాలు ఏర్పాటు చేయడం వలన ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేశారన్నారు. గతంలో ఐతే మద్దిలపాలెం లేదా సిరిపురం వెళ్లి టిఫిన్, డ్రింక్స్, స్నాక్స్ వంటివి తెచ్చుకోవలసి వచ్చేదని, క్యాంటీన్ ఏర్పాటు వలన విద్యార్థులు సమయం వృథా కాకుండా క్యాంటీన్‌కు వెళ్లి అవసరమైన ఆహార పదార్థాలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్తులు వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఏయూ రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్ కొబ్బరికాయ కొట్టి కేంటీన్ విక్రయాలు ప్రారంభించారు. ముందుగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఈసీ మెంబర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌కు చాక్లెట్ అందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్ఇలో రూఫ్‌టాప్ ఆడిటోరియం ప్రారంభం

**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రా యూనివర్సిటీ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ సీఎస్ఇ విభాగంలో ఆగస్టు 4న రూఫ్‌టాప్ ఆడిటోరియం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం రూఫ్ టాప్ ఆడిటోరియంను సీఎస్ఇ విద్యార్థులతో ప్రారంభింపజేశారు. అనంతరం వీసీ పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమమే ఏయూ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. సీఎస్ఇ విద్యార్థులకు అన్ని ఆధునిక సౌకర్యాలతో కూడిన మరో అదనపు భవనం నిర్మాణంలో ఉందని, ఈ నెలాఖరుకు పూర్తి చేసి, త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు.

కాకినాడ జేఎన్‌టీయూలో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉంటారో ఏయూ సీఎస్ఇ విభాగం ఒక్క దానిలోనూ అంత మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ఏయూలో ఒక్క సీఎస్ఇ విభాగంలోనే 2500 మంది విద్యార్థులు ఉన్నారని వీరికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడమే ఏయూ ధ్యేయ మని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. రూఫ్‌టాప్ ఆడిటోరియంను ఏయూ పూర్వ విద్యార్థి అమల్ రాజ్ స్పాన్సర్‌చేశారన్నారు. ఈయన అమెరికాలో ఉద్యోగం చేసే వారని, ఏయూలో డిజి ఫ్యాక్ట్ సంస్థను ఏర్పాటు చేస్తున్నారని, ఈ సంస్థ ద్వారా ఏయూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారన్నారు. కోట్ టెక్నాలజీతో ఈ సంస్థ పనిచేస్తుందని, వీరు కేవలం సీఎస్ఇ విద్యార్థులకే కాకుండా ఇతర విభాగాల విద్యార్థులకు కూడా సేవలందిస్తారన్నారు. ఈ కళావేదికతో పాటు అంబరిల్లా టెంట్‌లు, కూచొనేందుకు బెంచీలు కూడా ఏర్పాటు చేస్తారని తెలిపారు.





**ప్రతి 15 రోజులకు ఒక ఈవెంట్ :**

ఏయూలో ఇకపై ప్రతి 15 రోజులకు ఒక కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో విద్యార్థులు భాగస్వాములు కావాలని తెలిపారు. ఏయూలో విద్యార్థుల కోసం చాల కార్యక్రమాలు రూపొందించామని, వాటిని ఒక్కొక్కటిగా ప్రతి 15 రోజులకు ఒక కార్యక్రమం చొప్పున ప్రారంభిస్తామని తెలిపారు.

**సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలి:**

విద్యార్థులు ఏయూలో జరిగే కార్యక్రమాలను సోషల్ మీడియాలో పోస్టు చేసే విషయంలో చురుకుగా ఉండాలని వీసీ కోరారు. ప్రతి విద్యార్థి, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రావమ్, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా ఎకౌంట్‌లు కలిగి ఉంటారని, ఏయూలో జరిగే కార్యక్రమాల ఫొటోలు, సెల్ఫీలు తీసుకొని సోషల్ మీడియాలో పోస్టు చేయడం ద్వారా ఏయూ ఖ్యాతిని విశ్వవ్యాపితం చేయాలని సూచించారు. అనంతరం ఏయూ రిజిస్ట్రార్ వి. కృష్ణమోహన్ మాట్లాడుతూ ఏయూ పరిపాలనా విభాగా నికి విద్యార్థులే ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రాధాన్యత అని, మొత్తం మీద విద్యార్థుల సంక్షేమ మే ప్రధానంగా పనిచేస్తుందన్నారు. అనంతరం ఏయూ సంగీత విభాగం పరిశోధక విద్యార్థి ప్రముఖ సినీ గాయకుడు ధనుంజయ్ పుష్ప, రేసు గుర్రం, వంటి ప్రముఖ చిత్రాల్లోని పాటలను పాడి వినిపించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ కూడా విద్యార్థులతో కలసి పాటలను విన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కేరింతలు కొట్టారు. ధనుంజయ్‌తో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, ఏయూ ఈసీ మెంబర్ జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు, విభాగం హెడ్ ఆచార్య కె.నాగేశ్వరరావు, ఆచార్య వెంకటరావు, ఏయూ ఇంజినీరింగ్ అధికారి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.







# ఉత్సాహంగా... ఉల్లాసంగా...!



## హర్ ఘర్ తిరంగ్‌లో భాగంగా లాకాలేజిలో ఆటల పోటీలు

## త్రో బాల్ పోటీలు ప్రారంభించిన ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి

## కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్య ఎన్.విజయమోహన్, డాక్టర్ ఎ.పల్లవి



**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలను న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి. విజయలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ న్యాయ కళాశాల వార్షి కోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ఖో ఖో, కబడ్డీ, త్రో బాల్, క్రికెట్, చదరంగం, షటిల్ బ్యాడ్మింటన్ తదితర క్రీడలు పురుషులు, మహిళల విభాగం లో నిర్వహించారన్నారు. ఈ క్రీడలు నిర్వహించేందుకు ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యు కేషన్ ప్రొఫెసర్ ఎన్ విజయమోహన్, హాకీ కోచ్, డాక్టర్ సీహెచ్ సత్యనారా యణ, ఎంపీఈడీ విద్యార్థులు, పరిశోధ కులు సహకారం అందించారన్నారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రఫెసర్ ఎన్. విజయమోహన్ మాట్లా డుతూ ఆంధ్రా యూనివర్సి టీ హర్‌ఘర్ కా తిరంగ్ సెలబ్రేషన్స్ స్పోర్ట్స్ నేపథ్యంలో ఈ నెల 15 వరకూ పోటీలు జరుగుతాయని తెలిపారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన డం పట్ల అభినం దించారు.















## కోపంలేని జీవితం ప్రపంచ శాంతిని పెంపొందిస్తుంది

**ఏయూ న్యూస్, ఆగస్టు :** కోపంలేని జీవితం అనే భావన ప్రపంచ శాంతిని పెంపొందిస్తుని కాన్సులేట్ జనరల్ పబ్లిక్ డిప్లమసీ ఆఫీసర్ డేవిడ్ మోయర్ న్నారు. డీన్ వాన్ ల్యూవెన్ రచించిన "కోపంలేని జీవితం" పుస్తకాన్ని రాసినందుకు యూనివర్సిటీకి చెందిన భాషావేత్త, సాఫ్ట్ స్కిల్స్ ఫ్యాకల్టీ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ మోయర్‌ను అభినందించారు. ఈ పుస్తకాన్ని మాట్ పెరెల్‌స్టెయిన్ (యు.ఎస్.ఎ), డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ సంయుక్తంగా ఎడిట్ చేశారు. కోపము లేకుండా ప్రపంచాన్ని బోధించడం, సాధన చేయడం, ద్వారా డీన్ వాన్ లీవెన్ ప్రపంచవ్యాప్తంగా చాలా మంది యువతకు స్ఫూర్తినిచ్చారని మోయర్ చెప్పారు. కాన్సెప్ట్‌ను మరింత ముందుకు తీసుకెళ్లి ఇతర భారతీయ భాషల్లోకి అనువదించినందుకు డాక్టర్ కృష్ణ వీర్ భిషేక్‌ను అభినందించారు.

## సోషల్ మీడియా సెల్ ఇన్ ఛార్జిగా అసోసియేట్ ప్రొఫెసర్ ఆషా ఇమ్మానుయేల్ రాజ్



**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ (ఎ) డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ ఆషా ఇమ్మానుయేల్ రాజ్ సోషల్ మీడియాసెల్ ఇన్‌ఛార్జిగా నియమితులయ్యారు. ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ (ఎ) ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ క్యాంపస్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో సెమినార్స్, సింపోజియమ్స్ వర్క్‌షాప్స్, కల్చరల్ ఈవెం ట్స్ అల్యూమ్నీ తదితర కార్యక్ర మాలు సోషల్ మీడియాలో

అప్‌లోడ్ చేసి అవగాహన కల్పించే విధగా చర్యలు తీసుకోనున్నారు. ఈ సందర్భంగా ఆషా ఇమ్మానుయేలును అభినదించారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422